ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 10-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 216 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఐఎస్ఎస్‌లో మెడికల్ ఎమర్జెన్సీ.. ఆగిపోయిన స్పేస్ వాక్.. నాసా సంచలన నిర్ణయం




అంతరిక్ష పరిశోధనల్లో శుక్రవారం అద్భుత ఘట్టం ఆవిష్కృతం కావలసి ఉండగా.. అనుకోకుండా వచ్చిన సమస్యతో అది నిరవధిక వాయిదా పడింది. నాసా వ్యోమగాములు మైక్ ఫిన్కే, జెనా కార్డ్ మ్యాన్ తొలి స్పేస్ వాక్ నిర్వహించే పనులను భుజానికెత్తుకున్నారు. కానీ ఈ స్పేస్ వాక్ కోసం ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)కు వెళ్లిన నలుగురు ఆస్ట్రోనాట్లలో ఒకరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అతడిని తిరిగి భూమికి పంపుతున్నట్లు ఐఎస్ఎస్ ప్రకటించింది. దీంతో నాసా ఆ ఆస్ట్రోనాట్ ను భూమికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. నలుగురిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. ప్రపంచమంతా ఎదురుచూస్తున్న ఘట్టానికి నాసా స్వస్తి పలకాల్సిన పరిస్థితి వచ్చింది. స్పేస్ వాక్ ను నిరవధిక వాయిదా వేస్తూ.. సంచలన నిర్ణయం తీసుకుంది. గత పాతికేళ్లలో చేపట్టిన మిషన్ ఆగిపోవడంతో.. దానిని నాసా నిరవధిక వాయిదా వేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

ఐఎస్ఎస్ కు వెళ్లిన క్రూ-11 ఆస్ట్రోనాట్స్ లో ఒకరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతోపాటు మరొకరికి కూడా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని నాసా తెలిపింది.

## నదీ గర్భంలో రాజధాని ఉందని అనడం అవగాహన రాహిత్యం





మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడింది తానే ఒకసారి చూసుకుంటే.. ఆయన అవగాహనా రాహిత్యం అర్థం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తుంది.. సంపూర్ణ అవగాహన లేని వ్యక్తిని గతంలో సీఎంగా ఎన్నుకున్నామా అనిపించేలా ఆయన మాటలు కనిపిస్తాయి.. అడ్డదిడ్డమైన వితండ వాదన చేస్తూ తన అవగాహన రాహిత్యాన్ని ఆయనే తెలుపుకున్నారు.. రాజధాని అంశంలో డొంక తిరుగుడు మాటలు మాట్లాడారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు.

ఇక, నదీ గర్భంలో రాజధాని అమరావతి ఉందని అనడం అవగాహన రాహిత్యం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న రాజధానులే అభివృద్ధి చెందిన విషయం తెలుసుకోవాలి.. అవాకులు చవాకులు పేలుతూ కాలి కింద నేల కదలకుండా, పార్టీలో నాయకులు వెళ్ళిపోకుండా చూసుకుంటున్నారు అని మండిపడ్డారు. ఎన్ని నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తయ్యాయో ఎప్పుడైనా పరిశీలించారా అని ప్రశ్నించారు.

## ఇరుసుమండలో ఏరియల్ సర్వే.. బ్లోఅవుట్‌ను పరిశీలించిన సీఎం




## ఏఐతో హైదరాబాద్ పోలీసుల సరికొత్త ప్రయోగం




## ఐ-ప్యాక్ లో ఈడీ సోదాలు.. అమిత్ షా ఆఫీసు ఎదుట టీఎంసీ ఎంపీల నిరసన




## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

### నియామకాన్ని సస్పెండ్ చేయాలన్న పిటిషన్ డిస్మిస్




తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో భారీ ఊరట లభించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలని దాఖలైన మధ్యంతర పిటిషన్‌పై ఇవాళ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షల వాదనలు విన్న కోర్టు ఆ పిటిషన్‌అబశ్రీశ్రీను కొట్టివేస్తున్నట్లుగా వెల్లడించింది. అదేవిధంగా కేసులో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. ఇక పూర్తి స్థాయి డీజీపీ నియామక ప్రక్రియను రాబోయే 4 వారాల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం యూపీఎస్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సంచలన ఆదేశాలు జారీ చేసింది.

కాగా, ప్రకాశ్‌సింగ్ బాదల్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా డీజీపీ బి.శివధర్‌రెడ్డి నియామకాన్ని సవాలు చేస్తూ సామాజిక కార్యకర్త టి.ధన్‌గోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ఇదే హైకోర్టు గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు యూపీఎస్సీ కి డిసెంబరు 31న తాజాగా జాబితాను పంపినట్లుగా కోర్టుకు తెలిపారు.

## 'మీరు సహకరిస్తే మేమూ సహకరిస్తాం'

### నీళ్ల వివాదంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాలలోని టీజీఐఐసీ ఈ-సిటీలో సుజెన్ మెడికేర్ సంస్థ నూతన తయారీ యూనిట్‌అబశ్రీశ్రీను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. సుజెన్ మెడికేర్ సంస్థ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. పెట్టుబడులకు అనుకూలమైన అత్యద్భుతమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉందని అన్నారు.

## బంగారం చోరీ కేసులో కీలక పరిణామం.. శబరిమల ప్రధాన పూజారి అరెస్ట్




# విలీన ప్రాంతాలకు మహర్దశ

## రూ.2,260 కోట్లతో జీహెచ్ఎంసీ భారీ అభివృద్ధి

- జీహెచ్ఎంసీ బడ్జెట్‌లో శివారు ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం
- రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- ట్రాఫిక్, వరద సమస్యల నివారణకు భారీ ప్రణాళిక
- హెచ్ సిటీ, ఎస్ఎన్‌డీపీ పనులు విలీన ప్రాంతాల్లోనూ అమలు
- పౌర సేవల బలోపేతం కొత్త విభాగాల ఏర్పాటు
- దశలవారీ అభివృద్ధితో శివారు ప్రాంతాలకు మహర్దశ

మిగతా 2 లో

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల కాలంలో.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసిన శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి గాను భారీగా నిధులు కేటాయించింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను జీహెచ్ఎంసీ కోసం మొత్తంగా రూ. 11,460 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా.. దీనిలో రూ. 2,260 కోట్లను విలీన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది.




## పదే పదే సినిమా టికెట్ల రేట్లు ఎందుకు పెంచుతున్నారు?: టీజీ హైకోర్టు




సినిమా టికెట్ల రేట్ల పెంపుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పదే పదే టికెట్ల రేట్లు ఎందుకు పెంచుతున్నారని ప్రభుత్వంపై మండిపడింది. ఎన్నిసార్లు చెప్పినా మీ ఆలోచన మారడం లేదు ఎందుకు అని ప్రశ్నల వర్షం కురిపించింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియదా? అని సీరియస్ అయింది.

## కోర్టు భవనం పైనుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య




## రాష్ట్రంలో మరో షాకింగ్ ఘటన.. ఏకంగా గవర్నర్‌ను చంపేస్తామని బెదిరింపు




## సీఎంకు నిరుద్యోగులను కలిసే సమయం లేదా? మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు




సినిమా థియేటర్ ఓపెనింగ్ వెళ్తున్న రేవంత్ రెడ్డికి.. అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్ళే దమ్ముందా? అని మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాడు ఎన్నికల సమయంలో ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అన్నావు.. ఎందుకు ముఖం చూపడం లేదని అన్నారు.వేలాది మంది పోలీసుల బందోబస్తు మధ్య సినిమా థియేటర్ వెళ్ళే సమయం ఉన్న సీఎంకు నిరుద్యోగులను కలిసే సమయం లేదా? అని నిలదీశారు.

## తెలంగాణతో నీళ్ల పంచాయితీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 10-01-2026

# 'మీరు సహకరిస్తే మేమూ సహకరిస్తాం'.. నీళ్ల వివాదంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఇందుకు తగ్గట్టే ప్రభుత్వం సైతం పాలసీలు రూపొందిస్తోందని వెల్లడించారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని చెప్పారు. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని అన్నారు. ప్రపంచమే హైదరాబాద్ వైపు చూసేలా ఫార్మా రంగం వృద్ధి చెందిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే అనివార్యంగా ప్రయివేట్ రంగాన్ని ప్రొత్సహించాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు.

మీరు సహకరిస్తే.. మేమూ సహకరిస్తాం..

'నీళ్ల విషయంలో రాజకీయ లబ్ధి చూడొద్దు. నీటి వివాదాలపై కొందరు కావాలని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారు. పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకోవాలని తాము చూడటం లేదు. గొడవల కంటే పరిష్కారమే మాకు ఎక్కువ ముఖ్యం. దీని కోసం చర్చలు చేయడానికైనా సిద్ధం. తెలంగాణ ప్రాజెక్టులకు వారు సహకరిస్తే.. పక్క రాష్ట్రాల ప్రాజెక్టులకు మేము కూడా సహకరిస్తాము. పక్క రాష్ట్రాల సహకారం లేకుండా పోర్టులు వాడుకోలేం' అని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

## నియామకాన్ని సస్పెండ్ చేయాలన్న పిటిషన్ డిస్మిస్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో భారీ ఊరట లభించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలని దాఖలైన మధ్యంతర పిటిషన్‌పై ఇవాళ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షల వాదనలు విన్న కోర్టు ఆ పిటిషన్‌అబశ్రీశ్రీను కొట్టివేస్తున్నట్లుగా వెల్లడించింది. అదేవిధంగా కేసులో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. ఇక పూర్తి స్థాయి డీజీపీ నియామక ప్రక్రియను రాబోయే 4 వారాల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం యూపీఎస్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సంచలన ఆదేశాలు జారీ చేసింది.

కాగా, ప్రకాశ్‌సింగ్ బాదల్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా డీజీపీ బి.శివధర్‌రెడ్డి నియామకాన్ని సవాలు చేస్తూ సామాజిక కార్యకర్త టి.ధన్‌గోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ఇదే హైకోర్టు గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు యూపీఎస్సీ కి డిసెంబరు 31న తాజాగా జాబితాను పంపినట్లుగా కోర్టుకు తెలిపారు. ఆలస్యంగా పంపారంటూ జాబితాను యూపీఎస్సీ రిజెక్ట్ చేసిందని గుర్తు చేశారు. ఏపీ ప్రభుత్వం 11 ఏళ్ల తరువాత జాబితాను పంపిందని, దీనికి యూపీఎస్సీ ఆమోదించిందని పేర్కొన్నారు. గతంలో యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి 4 సార్లు లేఖలు రాసిందని, ఎప్పుడూ ఆలస్యమైందనే ప్రస్తావన తీసుకురాలేదని అన్నారు. తాజాగా, జాబితాను పంపుతూ జాప్యం జరిగిందని చెబుతోందన్నారు. యుపీఎస్సీ తరఫు న్యాయవాది కులకర్ణి తన వాదనలు వినిపిస్తూ యూపీఎస్సీకి ఏడేళ్ల తరువాత రాష్ట్ర ప్రభుత్వం జాబితా పంపిందన్నారు. అందువల్ల జాబితాను వెనక్కి పంపినట్లుగా ధర్మాసనానికి తెలిపారు. కేసులో ఇరు పక్షల వాదనలను విన్న న్యాయమూర్తి శివధర్ రెడ్డి నియామకంపై దాఖలైన పిటిషన్‌ను కొట్టవేశారు.

# పదే పదే సినిమా టికెట్ల రేట్లు ఎందుకు పెంచుతున్నారు?: టీజీ హైకోర్టు


సినిమా టికెట్ల రేట్ల పెంపుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పదే పదే టికెట్ల రేట్లు ఎందుకు పెంచుతున్నారని ప్రభుత్వంపై మండిపడింది. ఎన్నిసార్లు చెప్పినా మీ ఆలోచన మారడం లేదు ఎందుకు అని ప్రశ్నల వర్షం కురిపించింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియదా? అని సీరియస్ అయింది. కాగా, రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలోనే ఓజీ, అఖండ2, పుష్ప2 వంటి సినిమాల విషయంలో మొట్టికాయలు వేశామని.. అయినా మారడం లేదని ప్రభుత్వంపై సీరియస్ అయింది.

# సీఎంకు నిరుద్యోగులను కలిసే సమయం లేదా? మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

సినిమా థియేటర్ ఓపెనింగ్ వెళ్తున్న రేవంత్ రెడ్డికి.. అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్ళే దమ్ముందా? అని మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాడు ఎన్నికల సమయంలో ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అన్నావు.. ఎందుకు ముఖం చూపడం లేదని అన్నారు. వేలాది మంది పోలీసుల బందోబస్తు మధ్య సినిమా థియేటర్ వెళ్ళే సమయం ఉన్న సీఎంకు నిరుద్యోగులను కలిసే సమయం లేదా? అని నిలదీశారు. నువ్వు ప్రారంభించే సినిమా థియేటర్ పక్కనే అశోక్ నగర్ లైబ్రరీ ఉంది.. అక్కడి వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

లైబ్రరీకి వెళ్లకుండా తోక ముడుచుకొని పారిపోతే నిరుద్యోగులను మోసం చేసినట్లే అని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వనే లేదన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం ఎలా సాధ్యం అని మంత్రి శ్రీధర్ బాబు ఎలా అంటారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులు నమ్మించారు, ఇప్పుడు నయవంచన చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# నదీ గర్భంలో రాజధాని ఉందని అనడం అవగాహన రాహిత్యం



మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడింది తానే ఒకసారి చూసుకుంటే.. ఆయన అవగాహనా రాహిత్యం అర్థం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తుంది.. సంపూర్ణ అవగాహన లేని వ్యక్తిని గతంలో సీఎంగా ఎన్నుకున్నామా అనిపించేలా ఆయన మాటలు కనిపిస్తాయి.. అడ్డదిడ్డమైన వితండ వాదన చేస్తూ తన అవగాహన రాహిత్యాన్ని ఆయనే తెలుపుకున్నారు.. రాజధాని అంశంలో డొంక తిరుగుడు మాటలు మాట్లాడారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు.

ఇక, నదీ గర్భంలో రాజధాని అమరావతి ఉందని అనడం అవగాహన రాహిత్యం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న రాజధానులే అభివృద్ధి చెందిన విషయం తెలుసుకోవాలి.. అవాకులు చవాకులు పేలుతూ కాలి కింద నేల కదలకుండా, పార్టీలో నాయకులు వెళ్ళిపోకుండా చూసుకుంటున్నారు అని మండిపడ్డారు. ఎన్ని నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తయ్యాయో ఎప్పుడైనా పరిశీలించారా అని ప్రశ్నించారు. గండికోట ముంపు ప్రాంతాల వారికి 10 లక్షల పరిహారం చెల్లించారా అని కృశ్చన్ చేశారు. పోలవరం చిద్రమౌతుంటే చూస్తూ కూర్చున్నారు.. వరద ప్రాంతాలను హైవే నుంచి, రైలు ప్రమాదాన్ని హెలికాప్టర్ నుంచి చూసిన ఆయన అవగాహన రాహిత్యం బయట పెట్టుకున్నారని సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఇరుసుమండలో ఏరియల్ సర్వే.. బ్లోఅవుట్‌ను పరిశీలించిన సీఎం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఇరుసుమండ గ్రామంలో మూడు రోజుల క్రితం ఓఎన్జీసీ గ్యాస్ లీకై.. భారీగా మంటలు చెలరేగాయి. ఈ మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది మూడు రోజులుగా శ్రమిస్తున్నారు. ఇప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఇరుసుమండలో ఏరియల్ సర్వే నిర్వహించారు. హెలికాప్టర్ నుంచి బ్లోఅవుట్ స్పాట్ ను పరిశీలించారు. ప్రమాద ఘటనపై ఓఎన్జీసీ టెక్నాలజీస్ ఫీల్డ్ సర్వీసెస్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా వివరాలు అందించారు. ప్రమాద తీవ్రత, ఆ చుట్టుపక్కల ఉన్న కొబ్బరితోటలు, పంటలకు కలిగిన నష్టం, గ్రామస్తుల పునరావాసంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. మంటలు ఎప్పటి అదుపులోకి వస్తాయో అడిగి తెలుసుకున్నారు. ముమ్మందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు.

# ఏఐతో హైదరాబాద్ పోలీసుల సరికొత్త ప్రయోగం

ప్రస్తుతం ఎక్కడ చూసినా ఏఐ ఆవిష్కరణలే కనిపిస్తున్నాయి. ఏనోట విన్నా ఇదే పేరు మారు మోగిపోతోంది. భవిష్యత్ అంతా ఈ టెక్నాలజీదే అంటూ టెక్ నిపుణులు జోస్యం చెబుతున్నారు. సులభంగా ఉద్యోగాలు పొందాలంటే.. సాఫ్ట్‌వేర్ రంగంలో కొనసాగాలంటే ఏఐ నేర్చుకోవడం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదుకు శ్రీకారం పట్టారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు అండగా ఉండేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఈ సరికొత్త ప్రయోగం ప్రారంభించారు. ఇదిలా ఉంటే.. కేంద్ర ప్రభుత్వం కూడా ఏఐపై ఫోకస్ చేస్తోంది. ఇటీవల ఉచితంగా ఏఐ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్‌కు ఏఐ ఫర్ ఇండియా 2.0 అని పేరు పెట్టారు. దేశ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పర్యవేక్షణలో శిక్షణ ప్రారంభించారు.

# ఐ-ప్యాక్ లో ఈడీ సోదాలు.. అమిత్ షా ఆఫీసు ఎదుట టీఎంసీ ఎంపీల నిరసన

కోల్ కతాలోని ఐ-ప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలకు వ్యతిరేకంగా టీఎంసీ ఎంపీలు నిరసన చేస్తున్నారు. కేంద్రమంత్రి అమిత్ షా కార్యాలయం ఎదుట తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నిరసనకు దిగారు. మహువా మొయిత్రా, శతాబ్ది రాయ్, కీర్తి ఆజాద్, డెరెక్ ఓబ్రియన్ తదితరులు ఈ ఆందోళనలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా ఈడీని ఆయుధంగా వాడుతోందని టీఎంసీ ఎంపీలు ఆరోపించారు. బెంగాల్ లో ఓటమిని జీర్ణించుకోలేకనే బీజేపీ ఇలాంటి సోదాలు చేయిస్తోందని విమర్శించారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకే ఈడీ పనిచేస్తోందని నినదించారు. ఈ నిరసన ఉద్రిక్తంగా మారడంతో.. పోలీసులు అక్కడికి చేరుకుని ఎంపీలను బలవంతంగా తరలించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా.. తమపట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఎంపీలు మహువా, డెరెక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా చోటుచేసుకున్న ఈ పరిణామాలపై తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ సోషల్ మీడియాలో స్పందించారు. దేశంలో నేరగాళ్లకు రివార్డులు, అత్యాచార నిందితులకు బెయిల్ ఇస్తూ.. నిరసన వ్యక్తం చేసినవారిని జైలుకు పంపే విధానం బీజేపీ పాలనలో కొనసాగుతోందని విమర్శించారు

# ఐ-ప్యాక్ లో ఈడీ సోదాలు.. అమిత్ షా ఆఫీసు ఎదుట టీఎంసీ ఎంపీల నిరసన

కోల్ కతాలోని ఐ-ప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలకు వ్యతిరేకంగా టీఎంసీ ఎంపీలు నిరసన చేస్తున్నారు. కేంద్రమంత్రి అమిత్ షా కార్యాలయం ఎదుట తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నిరసనకు దిగారు. మహువా మొయిత్రా, శతాబ్ది రాయ్, కీర్తి ఆజాద్, డెరెక్ ఓబ్రియన్ తదితరులు ఈ ఆందోళనలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా ఈడీని ఆయుధంగా వాడుతోందని టీఎంసీ ఎంపీలు ఆరోపించారు. బెంగాల్ లో ఓటమిని జీర్ణించుకోలేకనే బీజేపీ ఇలాంటి సోదాలు చేయిస్తోందని విమర్శించారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకే ఈడీ పనిచేస్తోందని నినదించారు. ఈ నిరసన ఉద్రిక్తంగా మారడంతో.. పోలీసులు అక్కడికి చేరుకుని ఎంపీలను బలవంతంగా తరలించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా.. తమపట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఎంపీలు మహువా, డెరెక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా చోటుచేసుకున్న ఈ పరిణామాలపై తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ సోషల్ మీడియాలో స్పందించారు. దేశంలో నేరగాళ్లకు రివార్డులు, అత్యాచార నిందితులకు బెయిల్ ఇస్తూ.. నిరసన వ్యక్తం చేసినవారిని జైలుకు పంపే విధానం బీజేపీ పాలనలో కొనసాగుతోందని విమర్శించారు

# బంగారం చోరీ కేసులో కీలక పరిణామం.. శబరిమల ప్రధాన పూజారి అరెస్ట్

శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో బంగారం చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో శబరిమల ఆలయ తంత్రి (పూజారి) కాందరారు రాజీవర్ ను సిట్ అరెస్ట్ చేసింది. ఉన్నికృష్ణన్ పొట్టితో సన్నిహిత సంబంధం, బంగారు దోపిడీలో అతని కీలక ప్రమేయం ఉన్నట్లు సూచించే ఆధారాల ఆధారంగా శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో హెచ్ వెంకటేష్ నేతృత్వంలోని విచారణ బృందం అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం వరకూ రాజీవరును విచారించగా.. ఆయన చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకున్న అధికారులు.. అరెస్ట్ చేశారు. కేరళలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ పరిణామం రాజకీయ దృష్టిని ఆకర్షిస్తోంది. కొద్దిరోజులుగా విచారణకు రావలసిందిగా రాజీవర్ కు నోటీసులు జారీ చేసినా హాజరు కాకపోవడంతో సిట్ అతన్ని అదుపులోకి తీసుకుంది. సదరు తంత్రి సమన్ల నుంచి తప్పించుకుంటున్నారని, అందుకే ఈ కేసులో విచారించేందుకు అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు సిట్ అధికారులు తెలిపారు.

సిట్ సమర్పించిన రెండు ఛార్జ్ షీట్లను ఒకే కేసుగా మార్చడంతో ఈడీ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్టును దాఖలు చేసింది. రెండు ఛార్జ్ షీట్లలో మొత్తం 15 మంది నిందితుల పేర్లు ఉన్నాయి. శబరిమల ఆలయం బంగారం చోరీ కేసులో సిట్ ఇప్పటి వరకూ 12 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. వారంతా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ప్రమీరూ నిబంధనలను అమలు చేయడం ద్వారా.. నేరం వచ్చిన ఆరోపణలను కనిపెట్టేందుకు, మనీలాండరింగ్ ను పరిశీలించేందుకు ఈడీ దర్యాప్తు పరిధిని విస్తృతం చేసింది. విచారణలో నేరం చేసినట్లు తేలితే ఆస్తులను అటాచ్ చేసే అధికారం ఏజెన్సీకి ఉంటుంది.

# రాష్ట్రంలో మరో షాకింగ్ ఘటన.. ఏకంగా గవర్నర్‌ను చంపేస్తామని బెదిరింపు

పశ్చిమ బెంగాల్ లో ఎన్నికల వాతావరణం నెలకొన్న వేళ మరో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ ను హత్య చేస్తామని బెదిరింపు ఇవ్వడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. గురువారం అర్ధరాత్రి దాటాక గవర్నర్‌కు అపరిచితుడి నుంచి ఒక బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని లోక్ భవన్ వర్గాలు కూడా ధృవీకరించాయి. ఆ ఈ-మెయిల్‌లో గవర్నర్‌ను 'బాంబు పేల్చి చంపేస్తాము' అని బెదిరించారు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. బెదిరింపు పాల్పడిన వ్యక్తి తన మొబైల్ నంబర్‌ను కూడా ఆ ఈ-మెయిల్‌లో తెలిపాడు. దీంతో ఈ బెదిరింపు విషయాన్ని గవర్నర్ కార్యాలయం వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు, రాష్ట్ర డీజీపీకి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కి తెలిపింది. ప్రస్తుతం జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్న గవర్నర్ సీవీ ఆనంద బోస్‌కు అదనపు భద్రతను కల్పించారు. రాష్ట్ర పోలీసులతో కలిసి కేంద్ర బలగాలు సంయుక్తంగా గవర్నర్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షస్తున్నాయి.

# కోర్టు భవనం పైనుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య

కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో ఒక ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సౌత్ ఢిల్లీలోని సాకేత్ కోర్టు జ్యుడీషియల్ కాంప్లెక్స్ లో ఈ ఘటన జరిగింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అతని చేతిపై వర్క్ ప్రెజర్ కారణంగానే తాను చనిపోతున్నట్లు రాసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తన పేరు హరీష్ సింగ్ మహర్ అని, కొన్ని సంవత్సరాలుగా తాను ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా తరచూ ఆత్మహత్య ఆలోచనలు వచ్చేవని తెలిపాడు. కానీ ఈ సమస్యలను ఎవరితోనూ పంచుకోలేకపోయానని రాశాడు. తనలో వచ్చిన ఆత్మహత్య ఆలోచనలను ఎవరితోనూ పంచుకోలేదని, వాటిని తానే అధిగమనిస్తానని నమ్మానన్నాడు. కానీ.. సూసైడ్ థట్స్ ను బ్రేక్ చేయడంలో తాను ఫెయిల్ అయ్యాయని వాపోయాడు. తనకు 60 శాతం శారీరక వైకల్యం ఉందని, ఈ క్రమంలోనే ఆఫీసులో ఇచ్చే పనిని పూర్తిచేయడం కష్టంగా మారిందన్నాడు. వైకల్యానికి గురైనప్పటి నుంచి సరిగ్గా నిద్రపోలేకపోతున్నానని, ఓవర్ గా ఆలోచిస్తూ ఉండేవాడినని తెలిపాడు.

ఫైనాన్షియల్ ఇన్ సెక్యూరిటీ, రిటైర్మెంట్ సమస్యల్ని కూడా ప్రస్తావించాడు. 60-70 ఏళ్ల వయసులో ఆత్మహత్యే శరణ్యంగా కనిపిస్తుందన్నాడు. తనలాగా వైకల్యం ఉన్నవారికి పనిచేసే ప్లేసుల్లో గౌరవాన్ని ఇవ్వాలని, భవిష్యత్తులో ఎవరూ తనలా బాధపడకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టును అభ్యర్థించాడు. తన ఆత్మహత్యకు ఎవరూ బాధ్యులుకారని పేర్కొన్నాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫోరెన్సిక్ టీమ్ ఆ ప్రాంతాన్ని సీజ్ చేసింది. కోర్టు కాంప్లెక్స్ లో ఆ సమయానికి ఉన్న సాక్షల నుంచి పోలీసులు వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారు. హరీష్ సూసైడ్ నోట్ ఆధారంగా.. అతని ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఐఎస్ఎస్‌లో మెడికల్ ఎమర్జెన్సీ.. ఆగిపోయిన స్పేస్ వాక్.. నాసా సంచలన నిర్ణయం

అంతరిక్ష పరిశోధనల్లో శుక్రవారం అద్భుత ఘట్టం ఆవిష్కృతం కావలసి ఉండగా.. అనుకోకుండా వచ్చిన సమస్యతో అది నిరవధిక వాయిదా పడింది. నాసా వ్యోమగాములు మైక్ ఫిన్కే, జెనా కార్డ్ మ్యాన్ తొలి స్పేస్ వాక్ నిర్వహించే పనులను భుజానికెత్తుకున్నారు. కానీ ఈ స్పేస్ వాక్ కోసం ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)కు వెళ్లిన నలుగురు ఆస్ట్రోనాట్లలో ఒకరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అతడిని తిరిగి భూమికి పంపుతున్నట్లు ఐఎస్ఎస్ ప్రకటించింది. దీంతో నాసా ఆ ఆస్ట్రోనాట్ ను భూమికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. నలుగురిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. ప్రపంచమంతా ఎదురుచూస్తున్న ఘట్టానికి నాసా స్వస్తి పలకాల్సిన పరిస్థితి వచ్చింది. స్పేస్ వాక్ ను నిరవధిక వాయిదా వేస్తూ.. సంచలన నిర్ణయం తీసుకుంది. గత పాతికేళ్లలో చేపట్టిన మిషన్ ఆగిపోవడంతో.. దానిని నాసా నిరవధిక వాయిదా వేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

ఐఎస్ఎస్ కు వెళ్లిన క్రూ-11 ఆస్ట్రోనాట్స్ లో ఒకరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతోపాటు మరొకరికి కూడా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని నాసా తెలిపింది. నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఇసాక్ మాన్, ఇతర ఏజెన్సీ అధికారులు ఐఎస్ఎస్ లో ఉన్న సిబ్బందిని వీలైనంత త్వరగా భూమ్మీదికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 48 గంటల్లోపు దీనిపై అప్డేట్ వస్తుందని పేర్కొన్నారు. అయితే కొన్ని నిబంధనల దృష్ట్యా ఆ ఇద్దరు ఆస్ట్రోనాట్ల పేర్లను వెల్లడించలేమన్నారు. క్రూ-11లో జెనా కార్డ్ మాన్, మైక్ ఫింకే, జపాన్ కు చెందిన జీూశూ అంతరిక్ష సంస్థ నుంచి కిమియా యుయి, రష్యాన్ ఆస్ట్రోనాట్ ఒలేగ్ ప్లాటోనోవ్ ఉన్నారు.

నాసా చీఫ్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జేమ్స్ పోల్క్ మీడియాతో మాట్లాడుతూ.. నాసా పాతికేళ్ల చరిత్రలో వైద్య సమస్య కారణంగా ఒక మిషన్ ను ముందే ఆపడం, ఐఎస్ఎస్ నుంచి ఒక ఆస్ట్రోనాట్ ను ముందే భూమ్మీదికి తీసుకురావడం ఇదే మొదటిసారి అన్నారు.

# తెలంగాణతో నీళ్ల పంచాయితీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

నీళ్ల విషయంలో గొడవలొద్దని, రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరం గ్రామ సభ లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు అంశంపై ఆయన స్పందించారు. పోలవరం నుంచి నల్లమలసాగర్‌కు నీళ్లు తీసుకెళ్తామని చంద్రబాబు తెలిపారు. గొడవలతో ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉందన్నారు. 2019లో టీటీడీ ఓడిపోయి ఉండకపోతే 2021లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది అని చెప్పారు. పట్టిసీమతో కృష్ణా డెల్టాకు నీళ్లు తీసుకెళ్లినప్పుడు సైతం తమను విమర్శించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పక్క రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తాము సహకరించామని, ఏపీ ప్రాజెక్టులకు కూడా సహకరించాలని కోరుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# విలీన ప్రాంతాలకు మహర్దశ రూ.2,260 కోట్లతో జీహెచ్ఎంసీ భారీ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు గాను.. ఫ్లైఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టనుంది. అలానే ఈ ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల నిర్వహణ వంటి పనులు ప్రారంభించనున్నారు. కోర్ సిటీ తరహాలోనే విలీన ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు యోచిస్తున్నారు.

జీహెచ్‌ఎంసీలో విలీనం చేసుకున్న ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు గాను ప్రభుత్వం రూ. 1000 కోట్లను పెట్టుబడుల వ్యయం కింద కేటాయించింది. ఈ మొత్తంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.400 కోట్లు గ్రాంటుతో పాటు పరిపాలన ఖర్చుల కోసం రూ.860 కోట్లు మంజూరు చేయనున్నారు. ఈ నిధులతో విలీన ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతో పాటు.. భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్‌ల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నారు.

హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు గాను ప్రభుత్వం హెచ్ సిటీ పనులు ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ తరహాలోనే, విలీన ప్రాంతాల్లో కూడా హెచ్ సిటీ పనులు చేపట్టాలని బల్దియా భావిస్తోంది. వరద నివారణ చర్యల్లో భాగంగా ప్రతిపాదించిన ఎస్ఎన్‌డీపీ పనులు కూడా చేపట్టనున్నారు. విలీన ప్రాంతాల ఆదాయానికి తగినట్లుగా భారీగా నిధులు కేటాయించారు. వెటర్నరీ, యూసీడీ, ఎంటమాలజీ విభాగాల ఏర్పాటుతో పాటు, టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పటిష్టపరచడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు.

విలీన ప్రాంతాల్లో.. కొన్ని లోకల్ బాడీల ఆఫీసులను శాశ్వత ప్రాతిపదికన నిర్మాణం చేయాలనే అంశాన్ని పరిగణలోకి తీసుకుని.. కేటాయింపులు జరపనున్నారు. ఈ పనులు ప్రారంభించే ముందు, ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించే అవకాశం ఉందంటున్నారు అధికారులు. జీహెచ్‌ఎంసీ అందిస్తున్న పౌర, అత్యవసర సేవలకు వినియోగిస్తున్న మెషీనరీని విలీన ప్రాంతాలకు కూడా విస్తరించేందుకు అధికారులు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలిసింది. దశల వారీగా ఈ పనులను పూర్తి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం.. త్వరలోనే వీటిని ప్రారంభించనుంది. ఈ అభివృద్ధి పనుల ద్వారా విలీనమైన శివారు ప్రాంతాలకు మహర్దశ పట్టనుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# 14 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం



ఇది కద నిజం, రాజేంద్రనగర్: హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు వేదికగా జరుగుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాకు కస్టమ్స్ అధికారులు మరోసారి బ్రేక్ వేశారు. ఇవాళ ఉదయం ఇంటర్నేషనల్ అరైవల్స్ వద్ద జరిపిన ఆకస్మిక తనిఖీల్లో సుమారు రూ.14 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన (ఎఎంతీశీజూశీఅఱఛ ఝుఅఝుఎఱం) స్వాధీనం చేసుకున్నారు. ఖతార్ నుంచి ఖతార్ ఎయిర్లైన్స్ విమానంలో హైదరాబాద్ చేరుకున్న ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో కస్టమ్స్ అధికారులు వారిని క్షణ్ణంగా తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న లగేజీని స్కానింగ్ చేయగా, లోపల రహస్యంగా దాచి ఉంచిన గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. అనంతరం వారి నుంచి 14 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో దొరికిన సరుకు విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# శ్లోక స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



ఇది కద నిజం, కుక్కునూరు, జనవరి 09: మండల కేంద్రంలోని శ్లోక కాన్సెప్ట్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో పండుగ సందడి ఉట్టిపడేలా స్కూల్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్లను చేసింది. ఇందులో భాగంగా హరిదాసు, చిలక జోష్యం, గంగిరెద్దు ఆడించే వాళ్లను తీసుకు వచ్చి సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజెప్పారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఇక, ఈ సంక్రాంతి సంబరాల్లో పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా హాజరయ్యారు. వీరిలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముళిశెట్టి నాగు మాట్లాడుతూ.. ఇప్పటి పిల్లలకు సంక్రాంతి విశిష్టతను తెలియజెప్పేలా శ్లోక స్కూల్ యాజమాన్యం చేసిన కార్యక్రమం మెచ్చుకోదగినది అని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ.. పేరుకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయినా శ్లోక వారు తెలుగుదనం ఉట్టిపడే కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయం అన్నారు. అలాగే, జనసేన అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ అంటేనే తెలుగువాళ్లకు పెద్ద పండుగ అని, దీన్ని ముందుగానే తెచ్చిన శ్లోక వారికి ధన్యవాదాలు అని చెప్పారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రరావు మాట్లాడుతూ... పిల్లలను ప్రోత్సహించేలా ప్రతి స్కూల్ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు, కోటగిరి సత్యనారాయణ, వనమా భాగ్యలక్ష్మి, కుక్కునూరు పంచాయతీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, గంజి రాంబాబు, బీజేపీ లక్ష్మణాచార్యులు, జనసేన సీతారామయ్య, గంధం నాగరాజు, కూరాకుల బాబూరావు, మాబూపాషా, ప్రముఖ వ్యాపారవేత్త చక్రవర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్లోక స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెంపుల్ లో దొంగతనం చేసిన వారిని పట్టుకోవాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, 09 జనవరి (ఇది కద నిజం ): సెవెన్ హిల్స్ వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించుకొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అనంతరం గత రెండు రోజుల క్రితం కేపిహెచ్బి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి నగలు,వెండి ఆభరణాలు దొంగతనానికి గురవడం జరిగింది ..ఈ నేపథ్యంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు శుక్రవారం దేవాలయాన్ని సందర్శించి డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ను వివరాలు అడిగి తెలుసుకుని దుండగుల ను పట్టుకునేందుకు ఇప్పటికే పోలీసులు రంగంలోకి దిగారని.. పోలీస్ అధికారులతో వెంటనే పట్టుకునే విధంగా చూడాలని సూచించానని తెలిపారు... ఎంతటి నిఘవ్యవస్థ ఉన్నా పక్కా ప్రణాళికతోనే దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు... త్వరలోనే పట్టుకుని కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు...

# ఉడిత్యాల గ్రామంలో రహదారి శుభ్రత, ప్రమాదాల నివారణకు చర్యలు



ఇది కద నిజం: బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రహదారి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తా చదారాలు, పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉడిత్యాల గ్రామ సర్పంచ్ సక్కరి శ్రీధర్ గౌడ్ పర్యవేక్షంచారు. రహదారి పక్కన ఉన్న అడ్డంకులు తొలగించడంతో వాహనాల రాకపోకలు సులభమయ్యాయని, ప్రమాదాల ముప్పు తగ్గుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ శుభ్రత కార్యక్రమంలో ఉడిత్యాల వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొని సహకరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం కప్ -2025 క్రీడాజ్యోతి టార్చ్ రిలే



ఇది కద నిజం: సెకండ్ ఎడిషన్ సీఎం కప్ఉ2025 సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడాజ్యోతి టార్చ్ రిలే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి పాల్గొని క్రీడాజ్యోతిని ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు టి. మేఘా రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు టార్చ్ రిలేలో భాగస్వాములయ్యారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే సీఎం కప్ లక్ష్యమని వారు తెలిపారు.

టార్చ్ రిలేకు ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం కప్ఉ2025 పోటీలు రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వన్యప్రాణుల సంరక్షణలో నెహ్రూ జూ పార్క్ ఆదర్శం

# క్యూరేటర్ జె. వసంత



ఇది కద నిజం,హైదరాబాద్, జనవరి 9: వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ దేశంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తోందని జూ క్యూరేటర్, ఐఎఫ్ఎస్ అధికారిణి శ్రీమతి జె. వసంత అన్నారు. శుక్రవారం విద్యా పర్యటనలో భాగంగా జూను సందర్శించిన రమాదేవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. జూ నిర్వహణ తీరు, జంతువుల సంరక్షణలో తీసుకుంటున్న జాగ్రత్తలు మరియు వన్యప్రాణుల ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు వివరించారు.

కేవలం వినోదం కోసమే కాకుండా, పర్యావరణ సమతుల్యతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే జూ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే జూ అధికారులు ప్రతి ఏటా అన్ని పర్యావరణ దినోత్సవాలను నిర్వహిస్తూ పాఠశాల విద్యార్థులకు, సాధారణ సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే వన్యప్రాణుల పట్ల ప్రేమ, బాధ్యతను కలిగి ఉండాలని ఆమె ఆకాంక్షంచారు.

కాగా, ఈరోజు ఒక్కరోజే వివిధ ప్రాంతాల నుంచి సుమారు 23 పాఠశాలలకు చెందిన 3606 మంది విద్యార్థులు జూను సందర్శించారు. విద్యార్థుల సందడితో జూ పార్క్ ప్రాంగణం కోలాహలంగా మారింది. జంతువుల జీవనశైలిని ప్రత్యక్షంగా చూసిన విద్యార్థులు, క్యూరేటర్ అందించిన సమాచారం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అత్తాపూర్ శ్రీనికేతన్ హై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఇది కద నిజం, అత్తాపూర్: అత్తాపూర్ లోని శ్రీనికేతన్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారింది.

ఈ సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఇన్‌చార్జ్ డి. పూజ పర్యవేక్షంచారు. విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సందడిని పాఠశాల అంతటా ప్రతిబింబించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# యాదగిరిగుట్టలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్వనాథన్ ప్రత్యేక పూజలు.



ఇది కద నిజం, యాదాద్రి, జనవరి 09: యాదగిరిగుట్ట లక్ష్మ నరసింహ స్వామిని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కాంచీపురం మాజీ ఎంపీ విష్వనాథన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షంచారు. అనంతరం బీర్ల అయిలయ్య స్వగృహంలో విష్వనాథన్ కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# యాదగిరిగుట్టలో వైభవంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



ఇది కద నిజం,యాదగిరిగుట్ట, జనవరి 09: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారి ఊంజలి సేవోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అర్చకులు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని విశేషంగా అలంకరించి, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారంలో ఊరేగించారు. ఊరేగింపు సమయంలో భక్తులు, ముఖ్యంగా మహిళలు అమ్మవారికి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, భక్తి సంకీర్తనల మధ్య జరిగిన ఈ వేడుకను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# పండుగ పూట గ్రామ పంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిందేనా

- రెండు నెలలు గా అందని జీతాలు
- గ్రామ పంచాయితీ కార్మికులను ఆకరణంగా తొలగిసే ఊరుకోం
- గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.దశరథ్



ఇది కద నిజం, సదాశివపేట్: గత రెండు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తగొల్ల దశరథ్ డిమాండ్ చేశారు. సదాశివపేటలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నవంబర్, డిసెంబర్ నెలల జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి వంటి పెద్ద పండుగ వేళ కూడా జీతాలు అందకపోతే, గ్రామాల కోసం కష్టపడే కార్మికులు పండుగ పూట పస్తులుండాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అదేవిధంగా, గ్రామాల్లో పంచాయతీ కార్మికులపై అధికారులు మరియు ప్రజాప్రతినిధుల వేధింపులు పెరిగిపోయాయని దశరథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మాట వినకపోతే విధుల్లోంచి తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఎటువంటి కారణం లేకుండా కార్మికులను తొలగిస్తే సహించేది లేదని, అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు మైపాల్, భాస్కర్, నగేష్, యాదమ్మ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు అండగా 'సి మిత్రా'

## ఇంటి నుండే ఫిర్యాదు చేసే వినూత్న సౌకర్యం



ఇది కద నిజం,హైదరాబాద్, జనవరి 9: రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీసులు 'సి మిత్రా' (సైబర్ మిత్రా) అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పోర్టల్ ద్వారా బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన అవసరం లేకుండానే, తమ ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ (ఎఫ్ఐఆర్ ) కాపీని పొందే వెసులుబాటు కల్పించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని అడిషనల్ సీపీ (క్రైమ్స్) శ్రీనివాస్ మరియు సీపీ సజ్జనార్ సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా అడిషనల్ సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేషనల్ సైబర్ పోర్టల్‌కు వచ్చే ఫిర్యాదులలో కేవలం 18 శాతం మాత్రమే ఎఫ్.ఐ.ఆర్ లుగా మారుతున్నాయని, మిగిలిన 82 శాతం మంది బాధితులు ఫిర్యాదు ఎలా చేయాలో తెలియక లేదా పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బంది పడి మిన్నకుండిపోతున్నారని తెలిపారు. ఈ అంతరాన్ని తగ్గించి, 100 శాతం ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనే లక్ష్యంతో 'సి మిత్రా'ను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ఈ పోర్టల్ సేవలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, ఇందుకోసం ప్రత్యేకంగా 24 మంది సిబ్బందిని కేటాయించామని పేర్కొన్నారు.

హైదరాబాద్ సిపి సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో కాల్స్ చేస్తూ ప్రజలను భయపెడుతున్నారని, పోలీసులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీలు లేదా వ్యక్తిగత వివరాలు అడగరని స్పష్టం చేశారు. బాధితులు మోసపోయిన వెంటనే 'గోల్డెన్ అవర్‌'లో 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) సాంకేతికతతో వర్చువల్ సేవలు అందిస్తున్నామని, బాధితులు డ్రాప్ బాక్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో సీనియర్ సిటిజన్లు, సోషల్ మీడియా వేదికగా యువతులు అపరిచితుల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# కాల్వపల్లిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

## - పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఇది కద నిజం,రాజపేట 09: రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రేనోవో క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇంజ మహేష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఎంతోమంది పేదలకు మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధిని తొలిదశలోనే గుర్తించి ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ఆయన సూచించారు. గ్రామీణ ప్రజలు ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేనోవో ఆస్పత్రి వైద్యులు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులో సంక్రాంతి ముందస్తు ముగ్గుల పోటీలు



## - విజేతలకు బహుమతుల ప్రదానం

నెల్లికుదురు, 09 జనవరి (ఇది కద నిజం ): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తుగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో కళాశాల విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి పండుగ ప్రత్యేకతను, వ్యవసాయ ప్రాముఖ్యతను, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన రంగురంగుల ముగ్గులు వేసి తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తాయని అన్నారు. విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు సంప్రదాయ విలువలను కూడా అలవర్చుకోవాలని, ఇటువంటి కార్యక్రమాలు వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు యువతలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల అంతర్లీన ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బండి శ్రీనివాస్, ముక్కెర ప్రకాష్ బాబు, బంటు కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్, మహేందర్, బాబు, యాకన్న, సతీష్, సుభాష్ కళాశాల సిబ్బంది ప్రదీప్, గౌరీశంకర్, లక్ష్మణ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పులుమామిడిలో తొలి గ్రామ సభ

## . పాఠశాల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ నరసింహులు భరోసా



ఇది కద నిజం, పులుమామిడి,జనవరి 09: నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో నూతన సర్పంచ్ ఎన్నికైన తర్వాత మొదటిసారిగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో హాజరై గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సభలో సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యులు, విద్యుత్ శాఖ లైన్ మెన్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై సర్పంచ్ ఆరా తీయగా, స్థానిక ప్రైమరీ హై స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష పాఠశాల తాము ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాలలో పని చేసే ఆయాలకు గత ఏడాది కాలంగా జీతాలు అందడం లేదని, జీతాలు ఇస్తేనే విధులకు హాజరవుతామని వారు తెగేసి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు స్కూల్‌లో నీటి కొరత వేధిస్తోందని, కాంపౌండ్ వాల్ దెబ్బతినడమే కాకుండా గేట్ కూడా సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె వివరించారు.

ప్రిన్సిపాల్ వివరించిన సమస్యలపై సర్పంచ్ నరసింహులు సానుకూలంగా స్పందించారు. పాఠశాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఆయాల జీతాల అంశంతో పాటు నీటి సమస్య, కాంపౌండ్ వాల్, గేట్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఆయన సభ ముఖంగా భరోసా ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం



నెల్లికుదురు, 09 జనవరి (ఇది కద నిజం ): ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లికుదురు లో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా ముగిసిందని ఎస్ఐ చిర్రా రమేష్ బాబు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ముఖ్య లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయగా, కళాశాల విద్యార్థులు మరియు స్థానిక యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ప్రైవేట్ మరియు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొని అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి నియామక ప్రక్రియ చేపట్టారు. పలువురు అభ్యర్థులు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరికొందరిని తదుపరి దశల కోసం షార్ట్‌లిస్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ చిర్రా రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ, యువత చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ, యువతకు ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించడమే ప్రథమ్ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, సమాజాభివృద్ధి మరియు యువత ఉపాధి సాధనలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జాబ్ మేళా విజయవంతానికి కృషి చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రథమ్ సంస్థ ప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కోమటి బస్తీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి




కూకట్ పల్లి, 09 జనవరి (ఇది కద నిజం ): బాలానగర్ డివిజన్ పరిధిలోని కోమటి బస్తీలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రజా సమస్యలపై అన్ని విభాగాల అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ కు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా రొటీన్‌గా డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అవుతున్న సమస్యలు నాయకుల దృష్టికి తీసుకువెళ్లగానే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అలాగే మ్యాన్‌హోల్ కవర్లు లేకపోవడం, స్ట్రీట్ లైట్లు సమయానికి వెలగకపోవడం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ పనులు గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో దాదాపుగా పూర్తయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సెక్షన్ మేనేజర్ అనిల్ కుమార్, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, నాయకులు మొహమ్మద్ సమీ, ఆగం యాదవ్, నర్రా దేవేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మహేందర్ రెడ్డి, ముత్యాల మురళీధర్, మహిళా విభాగం నాయకురాళ్లు గొల్ల సుజాత గౌడ్, కలకుంట్ల స్వాతి, మల్లిగారి భారతి తదితరులు మరియు స్థానికులు పాల్గొన్నారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.